ఎన్నికల హామీల్లో భాగంగా డీఎస్సీ షెడ్యూల్‌ను కూటమి ప్రభుత్వం మరో నాలుగు రోజుల్లో విడుదల చేయనుంది. విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఎస్సీ షెడ్యూలును ప్రకటిస్తే, అందుకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారులు టీచర్ పోస్టుల ఖాళీలు, రోస్టర్ పాయింట్ల కేటాయింపు తదితర అంశాలపై లెక్కలను సరిచూసేందుకు సమయాత్తమవుతున్నారు. డీఎస్సీ 2024లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 1213 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 580 ఉన్నాయి. సబ్జెక్టు టీచర్ల పోస్టుల భర్తీపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి...



ద్విచక్ర వాహనదారులకు ఇక హెల్మెట్ ధారణ

- ఆదేశాలిచ్చిన హైకోర్టు
- ప్రస్తుతం రోజుకు 260 నో హెల్మెట్ కేసులు
- రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపోవడమే కారణం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించినప్పుడు పోలీసులు, రవాణా శాఖ అధికారులు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వారిలో చైతన్యం తీసుకురావడానికి గులాబీలను వాహనదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల వల్ల కొంతమంది వాహనదారుల్లో చైతన్యం వచ్చింది. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించడానికి హెల్మెట్ ధారణను తప్పనిసరి చేయాలని ఐక్యరాజ్యసమితి 2010లోనే నిర్ణయించింది. హెల్మెట్ నిబంధనను ఉల్లంఘించిన వారికి కఠిన జరిమానాలు విధించాలని ప్రణాళిక రూపొందించింది. పోలీసులు అమలు చేయడానికి సిద్ధపడినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి ఆదేశాలు లేకపోవడంతో హెల్మెట్ నిబంధనను కఠినంగా అమలు చేయలేకపోయారు. హైదరాబాద్‌లో హెచ్‌ట్రిమ్స్ (హైదరాబాద్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం)ను అమలు చేసిన తర్వాత హెల్మెట్ ధారణతోపాటు సిగ్నల్స్ వద్ద నిబంధనలను పాటించడంపై అవగాహన పెరిగింది.
ఈ మాదిరిగానే విజయవాడలో ఈ రెండు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని భావించారు. ఇందులో భాగంగా నగరంలో పోలీసులు పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేవారు. హెల్మెట్ ధరించని వాహనాలను ఆపి జరిమానాలు విధించేవారు. దీనిపై పలువురు వాహనదారుల నుంచి తిరుగుబాటు రావడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.

> ఇప్పటి వరకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు తలపై హెల్మెట్ ఉన్నా లేకపోయినా చూసీచూడనట్టు వ్యవహరించిన పోలీసులు ఇక నుంచి కఠినంగా వ్యవహరించనున్నారు. తనఖీల సమయంలో హెల్మెట్ ధరించకుండా పట్టుబడిన ప్రతి వాహనందారుడికి జరిమానా విధించబోతున్నారు. రాష్ట్రంలో ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని హైకోర్టు బుధవారం ఆదేశాలు ఇచ్చింది. దీంతో విజయవాడ నగరంలో ఈ ఆదేశాలు త్వరలో అమలు కాబోతున్నాయి.

ఉమ్మడి కృష్ణాలో 8 లక్షల వాహనాలు

ప్రస్తుతం విజయవాడలో 13 మంది ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఒక్కొక్కరు రోజుకు సుమారుగా 20 నో హెల్మెట్ కేసులను నమోదు చేస్తున్నారు. రోజుకు మొత్తం 260 కేసులను నమోదు చేస్తున్నారు. దేశంలో ఇతర నగరాలతో పోల్చుకుంటే తక్కువ జరిమానాను విజయవాడలో విధిస్తున్నారు. నో హెల్మెట్‌కు హైదరాబాద్‌లో రూ.200, ఢిల్లీలో రూ.1000, ముంబయి రూ.1000, గోవా రూ.500 జరిమానా విధిస్తున్నారు. ఇక్కడ మాత్రం రూ.100 జరిమానా విధిస్తున్నారు. దీంతో వాహనదారులు నో హెల్మెట్‌పై భయం లేకుండా పోతోంది. పోలీసులు ఆపి చలానా చేతిలో పెట్టినా రూ.100 చెల్లించేస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు అయినా చలానాలు చెల్లిస్తున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 8 లక్షలకు పైగా ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. వాటిలో సగానికి పైగా వాహనాలు విజయవాడలోనే ఉన్నాయి. ఇందులో హెల్మెట్ ధరిస్తున్న వారి సంఖ్య చాలా స్వల్పంగా ఉంటోంది. ప్రతి ఒక్కరి తలపైనా హెల్మెట్ ఉండేలా చేయాలని భావిస్తున్న పోలీసులకు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఊతం ఇవ్వబోతున్నాయి.

పోస్టులపై కసరత్తు




ఉమ్మడి జిల్లాలో 1213 టీచర్ పోస్టుల భర్తీకి అవకాశం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క టీచరు పోస్టును కూడా భర్తీ చేయలేదు. దీంతో బీఈడీ, డీఈడీ చదివిన విద్యార్థులు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ పలుమార్లు రోడ్డెక్కి ఉద్యమాలు చేశారు. అయినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు.

వైసీపీ పాలనలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ

నూతన విద్యావిధానం అమలుతోపాటు, జీవో నెంబరు 117ను విడుదల చేసి విద్యా వ్యవస్థలో వింత ప్రయోగాలు చేసింది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్లను ఉన్నత పాఠశాలలకు బదిలీ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో కేవలం 209 పోస్టులను భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో చూపింది. అందులో ఎస్‌జీటీ పోస్టులను 102గా చూపింది. ఎన్నికలకు ముందు విడుదల చేసిన ఈ నోటిఫికేషన్ నిలిచిపోయింది.



ప్రాథమికోన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను నియమించాలి

వైసీపీ ప్రభుత్వం జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్లను ఉన్నత పాఠశాలలకు బదిలీచేస్తూ వచ్చింది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి ముగ్గురు సెకండరీ గ్రేడ్ టీచర్లతోపాటు 1998 డీఎస్సీ క్వాలీఫైడ్ టీచర్లుగా ఉండి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసే ఒక టీచరును నియమించి చేతులు దులుపుకుంది. దీంతో యూపీ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేకుండా పోయారు. దీంతో యూపీ పాఠశాలల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. ఫలితంగా యూపీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. కొత్తగా నియామకం చేసే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అధిక శాతం యూపీ పాఠశాలల్లో భర్తీ చేయాలనే డిమాండ్ ఉపాధ్యాయ సంఘాల నుంచి వస్తోంది. దీంతో పాటు ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలకు వేర్వేరుగా సబ్జెక్టు టీచర్లు ఉంటే టీచరు పోస్టుల సంఖ్య పెరుగుతుందని, విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందుతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు.

> **నాలుగు రోజుల్లో డీఎస్సీ 2024 షెడ్యూలు విడుదల**
> - జిల్లాలో ఎస్జీటీ పోస్టులు 580
> - షెడ్యూలు విడుదలైతే రోస్టర్ పాయింట్ల ప్రకారం పోస్టుల కేటాయింపు
> - 117 జీవోను రద్దు చేస్తే యూపీ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకానికి మార్గం సుగమం
> - ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలకు వేర్వేరుగా సబ్జెక్టు టీచర్లను నియమించాలని అభ్యర్థనలు

60 వేల మంది వరకు పోటీ

నూతన ప్రభుత్వం డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేయనుండటంతో ఈ పోస్టుల కోసం ఈసారి పోటీ అధికంగా ఉండే అవకాశం ఉంది. జిల్లాలో బీఈడీ, డీఈడీ చదివినవారు 60 వేల మందికిపైగా టీచర్ పోస్టుల కోసం పోటీ పడనున్నారు. ఇప్పటికే టెట్ పరీక్ష రాసిన వారితోపాటు, ఈ ఏడాది బీఈడీ, డీఈడీ పూర్తి చేసినవారు డీఎస్సీ పరీక్ష రాసేందుకు, మళ్లీ టెట్ పరీక్ష నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంతో టీచర్ పోస్టుల కోసం పోటీ పడేవారి సంఖ్య మరింతగా పెరగనుంది. డీఎస్సీ షెడ్యూలు విడుదలైతే రోస్టర్ పాయింట్ల ప్రకారం రిజర్వేషన్ల ఆధారంగా ఎవరికి ఎన్ని పోస్టులు కేటాయించాలి? ఏయే పాఠశాలల్లో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి? తదితర లెక్కలను సరిచూసి ప్రభుత్వానికి పంపుతామని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

పంట కాలువల నిర్వహణకు రూ.2 కోట్లు

పట్టిసీమ వద్ద నీరు అందుబాటులోకి రాగానే డెల్టాకు సాగు, తాగునీరు

- పులిచింతల ప్రాజెక్టులో నీటిని వాడేశారు
- తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి
- పేర్ని నాని అక్రమాలన్నింటిపై విచారణ చేయిస్తాం
- మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా డెల్టాకు ఖరీఫ్ సీజన్‌లో సాగు, తాగునీరు సక్రమంగా అందించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్‌లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభం నాటికే పంట కాలువలు, డ్రెయిన్‌లలో పూడిక తీయాల్సి ఉన్నా, వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నిధుల విడుదల, పనులకు అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. దీంతో కాలువల్లో పూడికతీత పనులు ఈ వేసవిలో చేయడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. పంట కాలువలు, డ్రెయిన్‌లలో తూడు, గుర్రపుడెక్క, నాచులను తొలగించేందుకు జిల్లాలో రూ.13 కోట్లతో అంచనాలు రూపొందించినా, గత ప్రభుత్వం ఆమోదం తెలపలేదన్నారు. దీంతో కాలువల్లో పూడిక తీయడానికి అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో పంట కాలువలు, డ్రెయిన్‌లలో యుద్ధప్రాతిపదిక పూడిక తీయించేందుకు మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ నిధులతో త్వరితగతిన కాలువల్లో పూడికతీత పనులు చేస్తామన్నారు.

బందరులో చీపురు రోడ్డు శుభ్రం చేస్తున్న మంత్రి కొల్లు



అక్రమార్కులను ఊడ్చేస్తాం

సాగునీటి నిల్వ విషయంలో ముందుచూపేది?

కృష్ణాడెల్టాకు జూన్‌లోనే సాగునీటిని విడుదల చేయాలంటే పులిచింతల ప్రాజెక్టులో 30 టీఎంసీల నీరు అందుబాటులో ఉండాలన్నారు. ముందుచూపులేని వైసీపీ పాలకులు పులిచింతల ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచకుండా సముద్రంలోకి వృథాగా వదిలేశారన్నారు. దీంతో ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టులో ఒక టీఎంసీ నీరు కూడా అందుబాటులో లేదని అన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటిని నిల్వ ఉంచేందుకు అవకాశం లేదని, దీంతో ఖరీఫ్ సీజన్‌లో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు నీటిని విడుదల చేసేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. గోదావరి నదిలో పట్టిసీమ ప్రాజెక్టు వద్ద నీటిని పంపింగ్ చేసేంతగా నీరు అందుబాటులోకి రాలేదని, అక్కడ నీరు అందుబాటులోకి రాగానే నీటిని మోటార్ల ద్వారా పంపింగ్‌చేసి కృష్ణాడెల్టాకు సాగు, తాగునీటి అవసరాలకు నీటిని అందుబాటులోకి తెస్తామన్నారు. మచిలీపట్నం సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులోని నీరు మరో 15 రోజులపాటు మాత్రమే వస్తుందని, తాగునీరు అందుబాటులోకి వచ్చేవరకు మచిలీపట్నం ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

పేర్ని నాని అక్రమాలపై విచారణ చేయిస్తాం

మచిలీపట్నం మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని గత ఐదేళ్లలో చేసిన అక్రమాలను వెలికితీసి విచారణ చేయిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని, ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపినా, సిగ్గులేకుండా ఆయన మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 164 ఎమ్మెల్యే స్థానాల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. మచిలీపట్నంలో ప్రభుత్వ భూమిలో వైసీపీ కార్యాలయం కట్టారని, పేర్ని నాని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆక్రమించుకున్న భూముల్లో వైసీపీ కార్యాలయం భవనం ఎందుకు కట్టలేదన్నారు. ప్రభుత్వ భూమిలో వైసీపీ కార్యాలయం నిర్మాణంపైనా విచారణ చేయిస్తామన్నారు. పోతేపల్లిలో తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేర్ని నాని గూడౌన్‌లు నిర్మాణం చేసుకున్నారని, ముడా నిధులను మళ్లించి కమీషన్ల కోసం వివిధ పనులు చేసినట్లుగా చూపారని అన్నారు. ఆరు కోట్లతో కాంట్రాక్టర్లను బెదిరించి పేర్ని నాని తన సొంతింటిని నిర్మాణం చేసుకున్నారని, వైసీపీ పాలనలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలన్నింటిపైనా విచారణ చేయిస్తామని తొందరపడవద్దని అన్నారు.

'మత్తు' వదిలిద్దాం!



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా బెజవాడలో బుధవారం ర్యాలీ జరిగింది. పటమట సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మారిస్ స్టెల్లా కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, ఎన్సీసీలు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో స్టెల్లా కళాశాల నుంచి బెంజిసర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. - విజయవాడ

తానులేకున్నా.. ఇద్దరికి ప్రాణం



బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవాలు మరో ఇద్దరికి అమర్చిన వైద్యులు

4లో..

పీఏసీలను నియమించండి..

- కొత్త ప్రభుత్వానికి రైతుల వినతి
- సొసైటీల్లో త్రీమెన్ కమిటీల పెత్తనం
- గడువు కాలం ముగిసినా వైదొలగని సభ్యులు

4లో..

జూలై 19 నుంచి శాకంబరీ ఉత్సవాలు

- విస్తృత ఏర్పాట్లపై ఈవో సమీక్ష

రూ.10 కోట్ల స్థలం కబ్జా!



ఆక్రమణ స్థలంలో వెలసిన దుకాణాలు

బెజవాడలో వైసీపీ నాయకుడి హస్తగతం

చోద్యంచూస్తున్న వీఎంసీ అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలాలు చాలా వాటిని వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కబ్జా చేశారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఏకంగా అగ్రిగోల్డ్ ఆస్తులకే టెండర్ పెట్టిన విషయం విదితమే. తాజాగా వైసీపీకి చెందిన మరో నేత బాగోతం బట్టబయలైంది. సుమారు రూ.10 కోట్ల విలువ చేసే వీఎంసీ స్థలాన్ని ఆ నేత కబ్జా చేసి, దుకాణాలు నిర్మించి వాటిని దర్జాగా అద్దెకు ఇచ్చేశాడు. ఇంత జరుగుతున్నా కార్పొరేషన్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

(విజయవాడ - ఆంధ్రజ్యోతి/వన్‌టౌన్) : విజయవాడ నగర నడిబొడ్డులో బీఆర్‌టీఎస్ రోడ్డులో ఉన్న ఫుడ్ జంక్షన్ వద్ద ఉన్న సుమారు 500 గజాల ఖాళీ స్థలాన్ని సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకుడు కబ్జా చేశారు. వాస్తవానికి బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణ సమయంలో పాత రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఈ స్థలాన్ని కార్పొరేషన్‌కు అప్పగించారు. కార్పొరేషన్ అధికారులు జేఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పథకంలో ఈ స్థలాన్ని తీసుకుని బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణం చేశారు. మాచవరం పడవల రేవు వద్ద నుంచి సీతన్నపేట గేటు వరకు రోడ్డు వేశారు. ఈ స్థలంలో అప్పట్లో చిన్నచిన్న పాకలు ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక నాయకుల కన్ను దానిపై పడింది. స్థలాన్ని ఆక్రమించి పాకలు వేసుకున్నారంటూ వారిని బెదిరించి పాకలను తొలగించేశారు.

ఆక్రమించి.. షాపులు అద్దెకిచ్చి..

ఆ ప్రదేశంలో దుకాణాలను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కనుసన్నల్లో స్థానిక వైసీపీ నాయకుడి స్వాధీనంలో ఈ స్థలం ఉంది. వీఎంసీ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా స్థలాన్ని ఆక్రమించుకుని హద్దులు ఏర్పాటు చేసుకున్నాడు. ఐదు షాపులను ఏర్పాటు చేసుకుని అద్దెకు ఇచ్చారు. ఒక షాపులో టిఫిన్ స్టాల్ ఏర్పాటు చేసుకుని, ఇక్కడే రాత్రి వేళల్లో మందు విందు చేసుకుంటున్నారు. నాలుగు రోజుల క్రితం ఇక్కడ గొడవ పడి కొట్టుకున్నారు. ఈ గొడవ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్‌లో పంచాయితీకి వెళితే పోలీసులు హెచ్చరించి వదిలేసినట్టు చెబుతున్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డు పక్కనే ఉన్న ఈ స్థలానికి మూడు వైపులా అపార్ట్‌మెంట్లు వెలిశాయి. ఇక్కడ చదరపు గజం సుమారు రెండు లక్షల రూపాయలపైనే ఉంటుంది. ఈ స్థలం కార్పొరేషన్‌ది అని తెలిసినా కార్పొరేషన్ అధికారులు కనీసం అటుగా కన్నెత్తి చూడటం లేదు.


మొక్క నాటుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ

మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- వీధులు ఊడ్చిన మంత్రి రవీంద్ర, బండి రామకృష్ణ
- అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాలకు నివాళులు

మచిలీపట్నం టౌన్, జూన్ 26 : నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిద్దామన్ని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మచిలీపట్నం 31వ డివిజన్ ఆదర్శనగర్‌లోని వీధుల్లో రవీంద్ర, జనసేన నేత బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు వీధులు ఊడ్చారు. అనంతరం బాబాసాహెబ్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న దృష్ట్యా జిల్లాలో డ్రెయిన్ల పూడికతీతకు రూ.13 కోట్లు మంజూరు చేసారని, మచిలీపట్నం నియోజక వర్గానికి రూ.2 లక్షలు విడుదల అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ వాసులు సామాజిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, ఎండీ ఇలియాస్ బాషా, పిప్పళ్ల కాంతారావు, గోపు సత్యనారాయణ, గొర్రెపాటి గోపీచంద్, సనకా నాగులు, టీడీపీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రవీంద్ర

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, దీనిలో భాగంగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మచిలీపట్నం చిలకలపూడి మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, నిఘంటువు, దుస్తులు, బ్యాగ్, బూట్లు, టైలు అందజేశారు. మధ్యాహ్న భోజనంపై ప్రధానోపాధ్యాయుడు యూవీ కృష్ణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠశాల సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. డీఈవో తాహెరా సుల్తానా, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

శివగంగ దేవాలయంలో మంత్రి పూజలు

మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం శివగంగ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక అర్చనల్లో మంత్రితో పాటు జనసేన నేత బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, కరెడ్ల సుశీల, లంకిశెట్టి నీరజ, పిప్పళ్ల కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత సాంబశివరావు ఆలయంలో కొల్లు రవీంద్ర గెలిస్తే 108 కొబ్బరి కాయలు కొడతానని మొక్కుకున్నారు.

రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు పూర్తి

కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ

పెనమలూరు, జూన్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఈనాడు సంస్థల ఛైర్మన్, స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు పూర్తయినట్టు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. వందడుగుల రోడ్డులోని అనుమోలు గ్రౌండ్స్‌లో గురువారం జరగనున్న కార్యక్రమానికి రామోజీరావు కుటుంబసభ్యులు, ప్రముఖ సినీతారలు, రాజకీయ ప్రముఖులు, ప్రముఖ పాత్రికేయులు హాజరై ఆయనకు ఘన నివాళులర్పించనున్నారని కలెక్టర్ తెలిపారు. అనుమోలు ప్రాంగణం సమీపంలో బుధవారం అధికారులతో అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజనింగ్(ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించి సభ ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామోజీరావు సంస్మరణసభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. రామోజీరావు కుటుంబసభ్యులు, సమీప బంధువులు, మంత్రులు, వీవీఐపీలు ఏ-1 గ్యాలరీ వేదిక పైన ఆసీనులవుతారని, వీరికి ప్రక్కనే ఉన్న ఏ-1 పార్కింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు. పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులకు ఎం-1గ్యాలరీ, వీరికి శ్రీచైతన్య కళాశాలలో ఎం-1 పార్కింగ్ సదుపాయం కల్పించినట్టు తెలిపారు. వినోదం, ఈనాడు గ్రూపు సంస్థల ప్రతినిధులు, జాతీయ మీడియాకు బీ-1 గ్యాలరీ, వీరికి అదే రోడ్డులోని కృష్ణవేణి కళాశాల ఆవరణలో బీ-1 పార్కింగ్ పేరుతో పార్కింగ్ సదుపాయం కల్పించామని, అధికారుల వాహనాలు, జనరల్ పబ్లిక్‌కు సంబంధించిన బస్సులు, ఇతరులు వాహనాలకు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. బెంజ్‌సర్కిల్ వద్ద వాహనాల పాసులు లేని వారు తమ వాహనాలను వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పార్కు చేయాలని కోరారు. పార్కింగ్ ప్రదేశాల్లో సైను బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ప్రధాన వేదికవద్ద, పార్కింగ్ ప్రదేశాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి భద్రతాధికారి జార్జ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రధాన వేదిక వద్దకు చేరుకొనే రూట్ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉందని, ఈ రూట్‌ను పరిశీలించామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నివారణ చర్యలు తీసుకుంటామని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశానికి ముందు సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఇరువురు కలెక్టర్లు, కృష్ణా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దినకర్, కృష్ణా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, వివిధ శాఖల అధికారులు సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్, గన్నవరం డీఎస్పీ జయసూర్య ఉయ్యూరు, గుడివాడ ఆర్డీఓలు డి.రాజు, పద్మావతి, తాడిగడప మునిసిపల్ కమిషనరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రధాన వేదిక వద్ద మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే బోడెప్రసాద్, అధికారులు

వేదికను పరిశీలించిన మంత్రులు

బుధవారం సాయంత్రం వందడుగుల రోడ్డులోని సభా ప్రాంగణాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్, స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, పేదల ఆర్థిక పరిస్థితులు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగుపరిచిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, పత్రికా రంగానికి, సినీ రంగానికి రామోజీరావు ఎనలేని సేవలు చేశారని వారికి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దేశవ్యాప్తంగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని, అధికారులు సకల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో జన్మించి రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న ప్రతి చోటా తెలుగువారి పేరు ప్రతిష్ఠలు నిలిపిన వ్యక్తి రామోజీరావు అని పేర్కొన్నారు.


క్యాపిటల్ ఆసుపత్రిలో కిడ్నీ అమరుస్తున్న వైద్యులు

జీవన్‌దానం

బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవాలు మరో ఇద్దరికి అమర్చిన వైద్యులు

పెనమలూరు, జూన్26 : రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలను అతడి కుటుంబసభ్యుల అంగీకారంతో జీవన్‌దాన్ ప్రక్రియ ద్వారా మరో ఇద్దరు రోగులకు అమర్చిన సంఘటన పోరంకి క్యాపిటల్ ఆసుపత్రిలో జరిగింది. మంగళవారం పోరంకిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కంకిపాడుకు చెందిన జోగి కరుణప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని క్యాపిటల్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబసభ్యుల అంగీకారంతో అతడి అవయవాలను సేకరించడానికి జీవన్‌దాన్ సంస్థకు సమాచారం ఇచ్చారు. ఒక కిడ్నీ, కాలేయాన్ని మణిపాల్ ఆసుపత్రికి, మరో కిడ్నీని క్యాపిటల్ ఆసుపత్రిలోనే మరో రోగికి అమర్చారు. క్యాపిటల్ ఆసుపత్రి నుండి మణిపాల్ ఆసుపత్రికి తరలించడానికి గ్రీన్‌కారిడార్‌ను రూపొందించి సహకరించారు. అవయవదానం చాలామంది ప్రాణాలను కాపాడుతుందని క్యాపిటల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు.

ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వ విద్య

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

కోడూరు, జూన్ 26: ఉన్నత స్థాయిలో విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. బుధవారం కోడూరులోని స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు. తొలుత విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా ప్రవేశపు ర్యాలీని మండలి ప్రారంభించారు. మండలి వెంకట్రామ్, మండల విద్యాశాఖాధికారులు టీవీఎం.రామదాసు, శ్రీనివాసరావు, జడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, టీడీపీ, జనసేన మండలాధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, ఒడుగు నాగబాబు, పూతబోయిన కరుణకుమార్, కోట రాంబాబు, మద్దూరి కాంతారావు, పిల్లి మల్లిఖార్జునరావు, కొండవీటి సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం బీసీ, ఎస్సీ హాస్టళ్లను మండలి పరిశీలించారు. అలాగే కోడూరు మెరకగౌడపాలెంలో నిర్మాణంలోని వృత్తి నైపుణ్య కేంద్రాన్ని పరిశీలించారు.


విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న బుద్ధప్రసాద్

మంచినీటి చెరువుల పరిశీలన

మండల పరిధిలోని మాచవరం, దింటిమెరక గ్రామాల్లో రక్షితనీటి చెరువులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. చెరువులు సమగ్రాభివృద్ధికి అంచనాలు రూపొందించాలని తాగునీటి సమస్యల తలెత్తకుండా అధికారులు సమష్టిగా పని చేయాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దివి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు

అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను, యువ నేత మండలి వెంకట్రామ్‌ను కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి మండలాలకు చెందిన దివి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు బుధవారం వారి కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు ధన సురేష్, జనరల్ సెక్రటరీ, కోశాధికారి సుధాకర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి తీరువాపై సమీక్ష

నాగాయలంక: తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలతో నీటి తీరువా (శిస్తు వసూళ్లు)పై తహసీల్దార్ ఎం.హరనాథ్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం నీటి తీరువా చెల్లించాల్సిన రైతులు సమీప సచివాలయం వద్దకు వెళ్లి డిజిటల్ అసిస్టెంట్ వద్ద శిస్తు చెల్లించేలా వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటీఐలో జాబ్‌మేళా

గుడివాడ: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ జాబ్‌మేళా నిర్వహించారు. మొత్తం 180 మంది విద్యార్థులు హాజరుకాగా 99 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు, ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.గౌరీమణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, 12 కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేశ్‌కు వినతి

మచిలీపట్నం టౌన్, జూన్ 26: సమగ్ర శిక్ష ప్రాజెక్టులో 2012 నుంచి పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లుగా ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలని మంత్రి నారా లోకేశ్‌కు బుధవారం కృష్ణాజిల్లా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సంఘ నేతలు ఎస్.విజయశ్రీ, గాయత్రి వినతిపత్రం ఇచ్చారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి: సీపీఎం

గుడివాడ: నిత్యవసరాలు, కూరగాయ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రభుత్వం కల్పించుకుని ధరలను నియంత్రించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. సుందరయ్యభవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పి.రజిని, ఎస్.సమరం, ఎ.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఆర్‌కే వారియర్స్

గుడివాడ: ఆర్‌కే వారియర్స్ బుధవారం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో దేవళ్ల మౌనిక అనే గర్భిణికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో సభ్యుడు నాగబాబు రక్తదానం చేశారు.

ఇద్దరి మధ్య ఘర్షణ, కత్తితో దాడి

పమిడిముక్కల: వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడిచేసి గాయపరచిన సంఘటన మంగళవారం రాత్రి మర్రివాడలో జరిగింది. మర్రివాడకు చెందిన రాజులపాటి వెంకటేశ్ ఐస్‌క్రీమ్ బండివద్ద కొందరికి ఐస్‌క్రీమ్ ఇప్పించి డబ్బులు చెల్లించకపోవడంతో బండి యజమాని అతడిని దుర్భాలాడాడు. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన ఈడే గుణనిధి గ్రామంలో అందరికీ చెప్పాడు. దీంతో నలుగురిలో తనను అవమానపరుస్తావా అంటూ వెంకటేశ్ తిట్టడంతో గుణనిధి వెంకటేశ్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచాడు. వెంకటేశ్‌ను విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

దస్తావేజు లేఖరిపై దాడి

గుడివాడ: ప్రముఖ దస్తావేజు లేఖరిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. దస్తావేజు లేఖరి చందరాల హరిరాంబాబుపై బుధవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం

మచిలీపట్నం టౌన్ : నవీన్‌మిట్టల్ కాలనీలో నూతనంగా రూ.4.75 లక్షలతో నిర్మించిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం టీడీపీ నేత వాలిశెట్టి తిరుమలరావు, మాజీ సర్పంచ్ జొన్నల పాండురంగారావు ప్రారంభించారు. మేకావానిపాలెం మాజీ వైస్‌ప్రెసిడెంట్ దాసరి సూరిబాబు, ఏఈ నాగేశ్వరరావు, లైన్‌మెన్ ఎల్. ప్రసాద్, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా వీర్ల

గుడివాడ: యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా వీర్ల వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల యాదవ సంఘ నేతలు లోయశివాజీ, కేఎస్ రాజా, దారం నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. సంఘ బలోపేతానికి, సంఘస్థుల అభివృద్ధికి నూతన అధ్యక్షుడు కృషి చేయాలని ఆకాంక్షించారు.


బంటుమిల్లిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత


పెడనలో అభిమానులు..

ఘనంగా ఎమ్మెల్యే కాగిత జన్మదిన వేడుకలు

మచిలీపట్నం టౌన్, జూన్ 26: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మానవత్వం కలిగిన నేత అని జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ అన్నారు. కాగిత కృష్ణప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కృత్తివెన్నులో పండ్లు పంపిణీ

కృత్తివెన్ను: ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురం, నిడమర్రు, గ్రామాల్లో కేక్ కట్‌చేసి స్వీట్స్ పంచారు. సీతనపల్లి, కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పండ్లు పంచారు. టీడీపీ, జనసేన, బీజేపీ మండల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంటుమిల్లి: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ 42వ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. నాగేశ్వరరావుపేటలోని నివాసగృహంలో తెల్లవారుజాము నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెందర్రుకు చెందిన నేతలు, కార్యకర్తలు 42 కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటోఫ్రేమ్‌ను ఎమ్మెల్యేకు బహూకరించి అర్తమూరు నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. బంటుమిల్లికి చెందిన గాయిత్రి వేద బ్రాహ్మణ సంఘం ఘనంగా సన్మానిస్తూ వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. పలువురు ఉద్యోగ సంఘాల నేతలు కాగితకు జన్మది శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు పంచగా మరికొన్నిచోట్ల పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామాగ్రామాన వేడుకలు ఘనంగా జరిగాయి.

మున్సిపల్ ఉద్యోగుల శుభాకాంక్షలు

పెడన: ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌కు పెడన మునిసిపల్ ఉద్యోగులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉదయం బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేటలోని కృష్ణప్రసాద్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. కమిషనర్ బి.వెంకట్రామయ్య, టీపీవో ఏసుబాబు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పామర్తి జితేంద్ర, శానిటరీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరస్వామి మఠం సెంటర్‌లో ..

ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు పట్టణంలోని సిద్ధేశ్వరస్వామి మఠం సెంటర్‌లో బుధవారం సాయంత్రం జరిగాయి. 13వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మెట్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో కాగిత పూజలు

పట్టణంలోని గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి, శ్రీ శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక పూజలు చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. అనంతరం ఈ రెండు ఆలయాలకు అభివృద్ధి కమిటీలను నియమించి సమీక్ష చేస్తారని పేర్కొంది.



శాకంబరీ ఉత్సవాల నిర్వహణపై అధికారులు, అర్చకులతో ఈవో సమీక్ష

జూలై 19 నుంచి శాకంబరీ ఉత్సవాలు

» విస్తృత ఏర్పాట్లపై ఈవో సమీక్ష

వన్‌టౌన్, జూన్ 26 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వచ్చేనెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న శాకంబరీ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఈవో రామారావు సంబంధిత అధికారులు, అర్చకులకు సూచించారు. ఉత్సవాల నిర్వహణపై బుధవారం మహామండపంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాకంబరీ ఉత్సవాల నిర్వహణలో గతంలో ఎదురైన ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలని ఆయన సూచించారు. వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. రైతులు, వ్యాపారులు, ప్రజలు తమకు తోచిన విధంగా కూరగాయలు పండ్లు, ఆకుకూరలు అమ్మవారికి సమర్పించాలన్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు భక్తులు సహకరించాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో రాష్ట్రం, రైతులు సుభిక్షంగా ఉండాలని సంకల్పిస్తూ శాకంబరీ ఉత్సవాలను అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించనున్నట్టు తెలిపారు. జూలై 6 నుంచి ఆగస్టు 5 వతేదీ వరకు ఆషాఢమాసం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున కనకదుర్గమ్మవారికి పవిత్ర సారె సమర్పించనున్నందున అందుకు దేవస్థానం తగు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. జులై 14వ తేదీన హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో బంగారు బోనం సమర్పించనున్నారని తెలిపారు. సమావేశంలో స్థానాచార్యుడు శివప్రసాదశర్మ, ముఖ్య అర్చకుడు శ్రీనివాస శాస్త్రి, ఈఈలు కోటేశ్వరరావు, రమాదేవి డీఈఈలు ఏఈఈలు ఏఈవోలు పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ స్పీకర్‌కు కేశినేని చిన్ని శుభాకాంక్షలు



వన్‌టౌన్ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కేశినేని చిన్ని స్పీకర్ చాంబర్‌కు వెళ్లి కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. లోక్ సభ సంప్రదాయాలను కొనసాగించడంలో విజయం సాధించాలని అభినందించారు.

పీఐసీలను నియమించండి

» నూతన ప్రభుత్వానికి రైతుల వినతి

» సొసైటీల్లో త్రీమెన్ కమిటీల పెత్తనం

» గడువు ముగిసినా వైదొలగని సభ్యులు



కంచికచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)కు తక్షణం పర్సన్ ఇన్‌చార్జి (పీఐసీ)లను నియమించాల్సిందిగా రైతులు కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు వారాలు గడుస్తున్నప్పటికీ పీఐసీలను నియమించటంలో అధికారులు తాత్సారం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత పలు సొసైటీల్లో త్రీమెన్ కమిటీ సభ్యులు రాజీనామా చేయగా, కొన్ని సొసైటీల్లో కమిటీ సభ్యులు ఇంకా పెత్తనం చెలాయిస్తుండటం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా, త్రిమెన్ కమిటీ పేరుతో చైర్మన్, ఇద్దరు సభ్యులుగా నియమించింది. ఆరు నెలలకొకసారి త్రీమెన్ కమిటీలను పొడిగిస్తూ వచ్చారు. త్రీమెన్ కమిటీ సభ్యుల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్నది. ఈలోగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పరిస్థితులు తారుమారయ్యాయి. సొసైటీల కార్యదర్శి కార్యదర్శులు త్రీమెన్ కమిటీ సభ్యుల నుంచి రాజీనామా పత్రాలు తీసుకుని సహకారశాఖ అధికారులకు పంపారు. అయితే కొన్ని సొసైటీల్లో త్రీమెన్ కమిటీ సభ్యులు రాజీనామా చేసేందుకు నిరాకరించారు. వీరిని అధికారికంగా తొలగించాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సొసైటీల్లో పాలనకు ఇబ్బందులు లేకుండా పర్సన్ ఇన్‌చార్జిలను నియమించాల్సి ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవటంతో సొసైటీలకు తక్షణమే పీఐసీలను నియమించాలని కోరుతున్నారు. సొసైటీలకు సహకారశాఖ అధికారులను, కేడీసీసీ బ్యాంకు ఉద్యోగులను పీఐసీలుగా నియమించేందుకు కసరత్తు జరుగుతున్నదని జిల్లా ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఈమేరకు ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడుతాయన్నారు.

మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

» వీధులు శుభ్రం చేసిన మంత్రి రవీంద్ర, బండి రామకృష్ణ

» అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాలకు నివాళులు

మచిలీపట్నం టౌన్, జూన్ 26 : నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిద్దామని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మచిలీపట్నం 31వ డివిజన్ ఆదర్శనగర్‌లోని వీధుల్లో రవీంద్ర, జనసేన నేత బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు వీధులు ఊడ్చారు. అనంతరం బాబాసాహెబ్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న దృష్ట్యా జిల్లాలో డ్రెయిన్ల పూడికతీతకు రూ.13 కోట్లు మంజూరు చేసారని, మచిలీపట్నం నియోజక వర్గానికి రూ.2 లక్షలు విడుదల అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ వాసులు సామాజిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, ఎండీ ఇలియాస్ బాషా, పిప్పళ్ల కాంతారావు, గోపు సత్యనారాయణ, గొర్రెపాటి గోపీచంద్, సనకా నాగులు, టీడీపీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య ప్రభుత్వ లక్ష్యం : రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, దీనిలో భాగంగానే మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని రాష్ట్ర ఎక్సైజ్, గనులు శాఖమంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మచిలీపట్నం చిలకలపూడి మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, నిఘంటువు, దుస్తులు, బ్యాగ్, బూట్లు, టైలు అందజేశారు. మధ్యాహ్న భోజనంపై ప్రధానోపాధ్యాయుడు యూవీ కృష్ణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠశాల సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మరింత ఆటస్థలం కావాలని, అదనపు తరగతులు, బెంచీలు, ఫ్యాన్‌లు కావాలని కోరారు. మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. విద్యతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించవచ్చన్నారు. విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తం నిధులను అందిస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా నూతన సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. డీఈవో తాహెరా సుల్తానా అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మునిసిపల్‌కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రితో ఫోటోలు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు.

నేడు ట్రాఫిక్ మళ్లింపు..

మచిలీపట్నం, జూన్ 26 : రామోజీరావు సంస్మరణ కార్యక్రమం తాడిగడప 100 అడుగుల రోడ్డులోని అనుమోలు గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం హాజరవుతున్న తరుణంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్టు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి బుధవారం ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలను మధ్యాహ్నం రెండు గంటల నుంచీ రాత్రి 9 గంటల వరకు కంకిపాడు వద్ద నిలిపివేస్తామన్నారు. విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలను పెనమలూరు నుంచి కృష్ణాకరకట్ట మీదుగా ఠ్రూకా బ్రిడ్జి వరకు మళ్లిస్తామన్నారు. విజయవాడ వైపు నుంచి మచిలీపట్నం వెళ్లే వాహనాలను ఠ్రూకా బ్రిడ్జి నుంచి విజయవాడ - అవనిగడ్డ కరకట్ట మీదుగా మళ్లించటం జరుగుతుందన్నారు.

తాడిగడప 100 అడుగుల రోడ్డును గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి పూర్తిగా మూసివేస్తామన్నారు. దానికి బదులుగా నిడమానూరు - పోరంకి రోడ్డును వినియోగించుకోవాలన్నారు. ఏలూరు హైవే నుంచీ మచిలీపట్నం వైపు వెళ్లే సాధారణ ట్రాఫిక్‌ను ఎనికేపాడు ఎస్ కటింగ్ నుంచి నారాయణపురం కాలనీ మీదుగా పోరంకి వద్ద మచిలీపట్నం హైవే మీదుగా మళ్లించటం జరిగిందన్నారు. ఈ ట్రాఫిక్ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు సహకరించాలని ఎస్పీ కోరారు.



సృజనాత్మకంగా..
కలిసి పనిచేద్దాం

ఎన్టీఆర్ జిల్లాను అగ్రపథాన నిలిపేందుకు కలిసి అడుగులు వేద్దాం

» కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.సృజన

» తక్షణం ప్రజారోగ్యంపై దృష్టి

» సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు

» జిల్లా అధికారులతో మర్యాదపూర్వక భేటీ

» కలెక్టర్‌ను కలిసిన ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

'ప్రతిష్ఠాత్మకమైన ఎన్టీఆర్ జిల్లాకు తిరిగి రావడం ఆనందంగా ఉంది. సబ్ కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం నాకిక్కడ ఉంది. ఎన్టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్ర పథాన నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా' అని ఎన్టీఆర్ జిల్లా నూతన కలెక్టర్ జి.సృజన అన్నారు. బుధవారం కలెక్టర్‌గా తన ఛాంబర్‌లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. సృజనకు దుర్గగుడి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

2015-16 సంవత్సరంలో విజయవాడ సబ్ కలెక్టర్‌గా పనిచేసిన విషయాన్ని నూతన కలెక్టర్ సృజన గుర్తుచేసుకున్నారు. మళ్లీ ఇక్కడే కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లాను అందరి సహకారంతో నిర్దేశించుకున్న ప్రణాళికలు, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు అడుగులు వేయటం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధిస్తామన్నారు. ఎన్టీఆర్ జిల్లాను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు వీటి బారిన పడకుండా ఉండటానికి చర్యలు తీసుకోవటం తక్షణ కర్తవ్యమన్నారు. డయేరియా, మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా పనిచేస్తామన్నారు. తాగునీటి పరీక్షలు విస్తృతంగా నిర్వహిస్తామని, రక్షిత మంచినీటిని అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించే చర్యలను చేపట్టనున్నట్టు చెప్పారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా జేసీ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో భవానీ శంకర్‌లు నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టరేట్‌ను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కొత్త కలెక్టర్ సృజన

● కలెక్టరేట్ సెక్షన్ పరిశీలన..

కలెక్టరేట్ సెక్షన్‌ను నూతన కలెక్టర్ సృజన పరిశీలించారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలన్నింటినీ పరిశీలించారు. అడ్మినిస్ట్రేటషన్, ల్యాండ్ కో-ఆర్డినేషన్, మెజిస్టీరియల్, లీగల్ సెల్, ఎన్నికల విభాగం తదితర సెక్షన్ల కార్యకలాపాలను పరిశీలించారు. కలెక్టరేట్‌లోని పలు విభాగాల శాఖాధికారులతో ఆమె మాట్లాడారు. జిల్లాస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

● జిల్లా యంత్రాంగం అభినందనలు

నూతన కలెక్టర్‌ను జిల్లా అధికార యంత్రాంగం కలిసి అభినందించటం జరిగింది. జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఐపీఆర్వో యు.సురేంద్రనాద్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఏపీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీసీఓ ఎస్.శ్రీనివాసరెడ్డి, యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఉద్యానశాఖ అధికారి పి.బాలాజీ, హౌసింగ్ పీడీ రజనీకుమారి, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త జె.సుమన్, వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, దుర్గగుడి ఈవో కేఎస్ రామారావులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

● కలెక్టర్‌ను కలిసిన బొప్పరాజు

నూతన కలెక్టర్ సృజనను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ఎన్టీఆర్



కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఏపీ జేఏసీ అమరావతి నేతలు

జిల్లా కీలక భాగస్వామ్యం వహిస్తుందని, ఈ జిల్లా ఉద్యోగులు యంత్రాంగానికి చక్కటి సహకారం అందిస్తారని కలెక్టర్‌కు బొప్పరాజు చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు రామిశెట్టి వెంకట రాజేష్, పి.జాహ్నవి, జిల్లా నాయకులు ఎస్వీ రవీంద్రనాద్, ఎన్.అనుష్‌కుమార్, కలెక్టరేట్ యూనిట్ నాయకులు కె.నాగభూషణం, ఎ.రాజేష్, వీరేష్, విజయవాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ అప్పారావు, యలమంచిలి రవి, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర నాయకులు సంసాని శ్రీనివాస్, వి.అరలయ్య, టి.బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

సమష్టి కృషితో మాదకద్రవ్యాలకు చెక్..

కృష్ణలంక : సమన్వయం, సమష్టి కృషితో మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కృషి చేయాలని, మత్తు పదార్థాల వినియోగం, దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సృజన సూచించారు. అంతర్జాతీయ మాదకద్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

వ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్ భాగస్వామ్యంతో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సృజన, జేసీ పి.సంపత్‌కుమార్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని, బంగారు భవిష్యత్తు దిశగా అడుగులేయాలని తెలిపారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని నలంద కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాచవరం స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శంకరరావు, నలంద కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

రామోజీ సంస్మరణ సభ ఏర్పాట్లు పూర్తి

» కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ

పెనమలూరు, జూన్ 26 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఈనాడు సంస్థల చైర్మన్, స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు పూర్తయినట్టు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. వందడుగుల రోడ్డులోని అనుమోలు గ్రౌండ్సులో గురువారం జరగనున్న కార్యక్రమానికి రామోజీరావు కుటుంబసభ్యులు, ప్రముఖ సినీతారలు, రాజకీయ ప్రముఖులు, ప్రముఖ పాత్రికేయులు హాజరై ఆయనకు ఘన నివాళులర్పించనున్నారని కలెక్టర్ తెలిపారు. అనుమోలు ప్రాంగణం సమీపంలో బుధవారం అధికారులతో అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజనింగ్(ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించి సభ ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామోజీరావు సంస్మరణసభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. రామోజీరావు కుటుంబసభ్యులు, సమీప బంధువులు, మంత్రులు, వీవీఐపీలు



ముస్తాబైన ప్రధాన వేదిక



ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లను చర్చిస్తున్న ఉన్నతాధికారులు

ఏ-1 గ్యాలరీ వేదిక పైన ఆసీనులవుతారని, వీరికి ప్రక్కనే ఉన్న ఏ-1 పార్కింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు. పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులకు ఎం-1గ్యాలరీ, వీరికి శ్రీచైతన్య కళాశాలలో ఎం-1 పార్కింగ్ సదుపాయం కల్పించినట్టు తెలిపారు. వినోదం, ఈనాడు గ్రూపుసంస్థల ప్రతినిధులు, జాతీయ మీడియాకు బీ-1 గ్యాలరీ, వీరికి అదే రోడ్డులోని కృష్ణవేణి కళాశాల ఆవరణలో బీ-1 పార్కింగ్ పేరుతో పార్కింగ్ సదుపాయం కల్పించామని, అధికారుల వాహనాలు, జనరల్ పబ్లిక్‌కు సంబంధించిన బస్సులు, ఇతరులు వాహనాలకు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. బెంజ్‌సర్కిల్ వద్ద వాహనాల పాసులు లేని వారు తమ వాహనాలను వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పార్కు చేయాలని కోరారు. పార్కింగ్ ప్రదేశాల్లో సైను బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ప్రధాన వేదికవద్ద, పార్కింగ్ ప్రదేశాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి భద్రతాధికారి జార్జ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రధాన వేదిక వద్దకు చేరుకొనే రూట్ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉందని, ఈ రూట్‌ను పరిశీలించామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నివారణ చర్యలు తీసుకుంటామని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశానికి ముందు సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఇరువురు కలెక్టర్లు, కృష్ణా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దినకర్, కృష్ణా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, వివిధ శాఖల అధికారులు సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎస్‌వీడీ ప్రసాద్, గన్నవరం డీఎస్పీ జయసూర్య, ఉయ్యూరు, గుడివాడ ఆర్డీఓలు డి.రాజు, పద్మావతి, తాడిగడప మునిసిపల్ కమిషనరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేదికను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

బుధవారం సాయంత్రం వందడుగుల రోడ్డులోని సభా ప్రాంగణాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్, స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, పేదల ఆర్థిక పరిస్థితులు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగుపరిచిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, పత్రికా రంగానికి, సినీ రంగానికి రామోజీరావు ఎనలేని సేవలు చేశారని వారికి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దేశవ్యాప్తంగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని, అధికారులు సకల ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో జన్మించి రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న ప్రతి చోటా తెలుగువారి పేరు ప్రతిష్ఠలు నిలిపిన వ్యక్తి రామోజీరావు అని పేర్కొన్నారు.



క్యాపిటల్ ఆసుపత్రిలో కిడ్నీ అమరుస్తున్న వైద్యులు

తానులేకున్నా.. ఇద్దరికి ప్రాణం

» బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవాలు మరో ఇద్దరికి అమర్చిన వైద్యులు

పెనమలూరు, జూన్26 : రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలను అతడి కుటుంబసభ్యుల అంగీకారంతో జీవన్‌దాన్ ప్రక్రియద్వారా మరో ఇద్దరు రోగులకు అమర్చిన సంఘటన పోరంకి క్యాపిటల్ ఆసుపత్రిలో జరిగింది. మంగళవారం పోరంకిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కంకిపాడుకు చెందిన జోగి కరుణప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని క్యాపిటల్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబసభ్యుల అంగీకారంతో అతడి అవయవాలను సేకరించడానికి జీవన్‌దాన్ సంస్థకు సమాచారం ఇచ్చారు. ఒక కిడ్నీ, కాలేయాన్ని మణిపాల్ ఆసుపత్రికి, మరో కిడ్నీని క్యాపిటల్ ఆసుపత్రిలోనే మరో రోగికి అమర్చారు. క్యాపిటల్ ఆసుపత్రి నుండి మణిపాల్ ఆసుపత్రికి తరలించడానికి గ్రీన్‌కారిడార్‌ను రూపొందించి సహకరించారు. అవయవదానం చాలా మంది ప్రాణాలను కాపాడుతుందని క్యాపిటల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు.

వివాహితపై లైంగిక దాడి.. కేసు నమోదు

పెడన, జూన్ 26 : వివాహితపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా భర్తకు చెబితే చంపుతానంటూ బెదిరింపులకు దిగిన వ్యక్తిపై పెడన పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో నివాసం ఉంటున్న వివాహిత మంగళవారం ఇంట్లో స్నానం చేస్తున్న సమయంలో గుడిసె పూర్ణచంద్రరావు ఇంట్లోకి ప్రవేశించి లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఈ విషయాన్ని భర్తకు చెబితే చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఎస్ఐ సూర్యశ్రీనివాస్ కేసు నమోదు చేయగా, సీఐ నాగేంద్రప్రసాద్ విచారణ ప్రారంభించారు.

విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

గంపలగూడెం, జూన్ 26 : సుబాబుల్ కర్ర లోడుతో వస్తున్న లారీ విద్యుదాఘాతానికి గురై డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్రం కాగజ్‌నగర్ సిర్పూర్‌లో న్యూ కాలనీకి చెందిన అబ్దుల్‌బీస్ అహమ్మద్ (63) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం నుంచి పచ్చి సుబాబుల్ కర్ర లోడు లారీతో బుధవారం బయలుదేరాడు. పెనుగొలను గ్రామంలో ఆర్సీఎం చర్చి వద్దకు లారీ రాగానే విద్యుత్ స్తంభం వైరుకి లారీ పట్టుకుంది. చెప్పులు లేకుండానే డ్రైవర్ కిందకు దిగి సుబాబుల్ కర్రను ముట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చంద్రబాబు సీఎం కావాలని మొక్కుతీర్చుకుని వస్తూ..

» రోడ్డు ప్రమాదంలో టీడీపీ మహిళా నేత దుర్మరణం

» షిర్డీ సాయిని దర్శించి వస్తుండగా ఘోర ప్రమాదం



లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు.. ఇన్‌సెట్‌లో రమ్యకృష్ణ

ఉంగుటూరు, జూన్ 26 : షిర్డీ సాయినాథుని దర్శనం చేసుకుని తిరిగి వస్తూ రోడ్డుప్రమాదానికి గురై టీడీపీ ఉంగుటూరు మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ(33) మృతిచెందారు. స్థానిక టీడీపీ, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉంగుటూరు మండలం పెదఅవుటపల్లి గ్రామానికి చెందిన రమ్యకృష్ణ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే షిర్డీ వస్తానని మొక్కుకున్న ఆమె మొక్కును తీర్చుకునేందుకు తోటి నాయకులతో కలిసి నూజివీడుకు చెందిన కారులో ఆదివారం ఉదయం షిర్డీ బయలుదేరి వెళ్లింది. మంగళవారం సాయినాథుని దర్శనం చేసుకుని తిరిగి వచ్చే క్రమంలో షిర్డీ-కొల్లాపూర్ మధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు ఆగివున్న లారీని వెనుకనుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముందుసీట్లో కూర్చున్న రమ్యకృష్ణతో పాటు కారుడ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి వుంది. ప్రమాద వార్త తెలుసుకున్న రమ్యకృష్ణ సోదరుడు హైదరాబాద్ నుంచి సంఘటనాస్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు.

రమ్యకృష్ణ గొప్ప పోరాటపటిమ కలిగిన మహిళానేత, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్రియాశీలక రాజకీయాల్లో తనదైన ముద్రతో పార్టీ అగ్రనాయకుల మన్ననలు పొందారు. గన్నవరంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ధ్వంసం కేసులో వైసీపీ ప్రభుత్వం రమ్యకృష్ణపై అక్రమకేసు పెట్టడంతో తన ఇద్దరు పిల్లల్ని విడిచి రెండునెలలపాటు ఆమె అజ్ఞాతంలో గడిపారు. వైసీపీ ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా అధైర్యపడకుండా చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితే చాలు ఎన్నికష్టాలైనా భరిస్తాను అని చెప్పేవారు. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు వున్నారు. భర్తకు ఏడాది క్రితం గుండె ఆపరేషన్ జరిగింది. రమ్యకృష్ణ మరణవార్తను బంధువులు ఆయనకు తెలియనీయలేదు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	236
చికెన్ స్కిన్‌లెస్	246

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.15

రేషన్ పంపిణీ సత్వరమే జరగాలి

హనుమాన్‌జంక్షన్, జూన్ 26 : ప్రజలు ఎదురు చూడకుండా రేషన్ సరుకులను సత్వరమే అందించాలని బాపులపాడు తహసీల్దార్ శ్రీనివాస్ రేషన్ డిపో డీలర్లను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. మండలంలో ఉన్న రేషన్ దుకాణాల నుంచి బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను తీసుకున్న ఎండీయూ ఆపరేటర్లు నెల మొదటి వారంలోనే లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని చెప్పారు. ప్రతి ఎండీయూ ఆపరేటరు రోజుకు కనీసం 150 కార్డులకు రేషన్ అందించాలని తెలిపారు. ఫిర్యాదులు రాకుండా ఎండీయూ ఆపరేటర్లు రేషన్‌ను పంపిణీ చేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో పీడీఎస్ డీటీ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థుల ఆందోళన విరమణ

గన్నవరం, జూన్ 26 : మండలంలోని కేసరపల్లి ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల విద్యార్థులు బుధవారం ఆందోళన విరమించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీవీఎస్ కిషోర్ వైఖరికి నిరసనగా విద్యార్థులు ఆందోళన చేపట్టగా సమస్యలను పరిష్కరించేందుకు శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సానుకూలత చూపిందని విద్యార్థులు తెలిపారు. దీంతో గురువారం నుంచి తరగతులకు హాజరవుతున్నట్లు విద్యార్థులు ప్రకటించారు. అసోసియేట్ డీన్‌పై ఇచ్చిన ఫిర్యాదు కు కమిటీని ఏర్పాటు చేసి 15రోజుల పరిధిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

- అసోసియేట్ డీన్‌పై విద్యార్థులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల సమ్మె నేపథ్యంలో డీన్ కిషోర్‌తో బోధన సిబ్బంది సమావేశమయ్యారు. డీన్‌పై నిరాధారమైన ఆరోపణ చేయటం బాధాకరమన్నారు.

తీరని ముంపు కష్టాలు!

- తేలికపాటి వర్షానికే జంక్షన్ బస్టాండ్ జలమయం
- కొత్తది నిర్మించినా తప్పని బాధ
- బస్టాండ్ లోపల, వెలుపలకు వెళ్లే ప్రధాన మార్గాల వద్ద అప్రోచ్ మార్గాలను మెరక చేయని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వర్షం నీరు

హనుమాన్‌జంక్షన్, జూన్ 26 : కొద్దిపాటి వర్షం వస్తే చాలు జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లాలంటేనే ప్రయాణికులకు దడ పుడుతోంది. చిన్నవర్షం వచ్చినా మోకాలిలోతు మురుగునీటిలో బస్టాండ్‌కు చేరాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. పాత బస్టాండ్ స్థానంలో ఆధునిక హంగులతో కొత్తబస్టాండ్ ఏర్పడినా ప్రయాణికులకు మాత్రం మురుగు నీటి కష్టాలు మాత్రం తీరలేదు. జాతీయ రహదారి ప్రక్కనే 1966లో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ బాగా లోతట్టుగా మారడంతో కొద్దిపాటి వర్షం వచ్చినా మురుగునీటితో జలమయం అయ్యేది. ప్రయాణికులు బస్టాండ్‌లోకి వెళ్లాలంటనే తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొనేవారు. ప్రయాణికుల కష్టాలు చూసిన ఆర్టీసీ డిపార్టుమెంట్ పాత బస్టాండ్ వెనుక ఖాళీగా ఉన్న స్థలంలో రూ.4.40 కోట్లు వెచ్చించి కొత్తబస్టాండ్ ఏర్పాటు చేసింది. కొత్త బస్టాండ్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దిన పాతబస్టాండ్ ఆవరణ మీదుగానే కొత్త బస్టాండ్‌లోకి చేరుకోవాలి. కొత్త బస్టాండ్ ప్రధాన మార్గాలు వద్ద అప్రోచ్ మార్గాలను కొంత మేరకు మెరక చేసి మిగిలినదంతా యథావిధిగా వదిలేయడంతో ప్రయాణికులకు మళ్లీ పాత సమస్యే ఎదురైంది. లోతట్టులో ఉన్న పాతబస్టాండ్ మీదుగా సాగే అప్రోచ్ మార్గాన్ని అభివృద్ధి చేయకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షానికి బస్టాండ్ ఆవరణంతా జలమయం అయ్యింది. మోకాలి లోతు మురుగు నీళ్లల్లో ప్రయాణికులు కొత్తబస్టాండ్ ఆవరణలోకి వెళ్లాల్సి వచ్చింది. బస్సులు సైతం అదే విధంగా లోపలికి చేరుకోవాల్సి వస్తోంది. గట్టిగా వర్షం కురిస్తే కొత్తబస్టాండ్‌కు ఇన్‌కమింగ్ అవుట్ గోయింగ్ మార్గాల్లో నిర్మించిన అప్రోచ్ మార్గాలు శిథిలమయ్యే దుస్థితి ఎదురవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే కొత్తబస్టాండ్ లోపలికి ఒక బస్సు కూడా వెళ్లలేని పరిస్థితి వస్తుంది. పాత బస్టాండ్ ఆవరణను కమర్షియల్ కాంప్లెక్సుగా నిర్మించాలన్న ఆలోచన చేశారు. కమర్షియల్ కాంప్లెక్సు నిర్మించినా ప్రధాన రహదారి నుంచి కొత్తబస్టాండ్ వరకు పాతబస్టాండ్‌లో మెరక చేసి అభివృద్ధి చేయాల్సి ఉంది. అధికారులు ఆ దిశగా ఆలోచించి ప్రయాణికులకు కొత్త బస్టాండ్ లోపలికి చేరుకునే విధంగా కనీస సౌకర్యం కల్పించాలని, పాత బస్టాండ్ ఆవరణలో మురుగు నీరు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయం చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మాజీ సీఎం ఫొటోలు తొలగించరా!

సచివాలయాల అధికారుల తీరుపై రాజా ఆగ్రహం



కంకిపాడు -2 సచివాలయ కార్యాలయంపై మాజీ సీఎం జగన్ ఫొటో

కంకిపాడు, జూన్ 26 : ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారకపోవడం శోచనీయమని కాపు సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పచ్చిపాల రాజా అన్నారు. కంకిపాడు సచివాలయం - 2, సచివాలయం - 3లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం 11 సీట్లతో ఘోర పరాభావం చెందిందన్నారు. అయినా ఆ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన నవరత్నాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, సచివాలయాలపై మాజీ సీఎం జగన్ ఫొటో ఉండటం సరికాదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోలను పంచాయతీ, సచివాలయాలతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించినా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తక్షణం మాజీ సీఎం జగన్ చిత్రపటాలతో పాటు నవరత్నాల పోస్టర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ సేవలు పల్లెలకు చేరువ కావాలి

రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు చింతపల్లి సీతారామయ్య



జేవీబీ కుమార్, నర్రా సీతారామారావులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

గన్నవరం, జూన్ 26 : రోటరీ సేవలు పల్లెలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు చింతపల్లి సీతారామయ్య అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం నూతన అధ్యక్షుడు టీఎస్ఆర్‌కె ప్రసాద్, కార్యదర్శి జీవి రవిబాబు బాధ్యతల స్వీకరణ, జాస్తి విజయభూషణ్‌కుమార్, నర్రా సీతారామారావు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం బుధవారం కేసరపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, జాస్తి విజయభూషణ్‌కుమార్ ఆధ్వర్యంలో రోటరీ సేవలు విస్తృతంగా చేయటం పట్ల అభినందన తెలిపారు. ఈ టీమ్ బాగా పని చేశారని కితాబిచ్చారు. జీవితంలో ఎంతో సంపాదించామనేది ముఖ్యం కాదని ఎంత మందికి సహాయం చేశామన్నది ముఖ్యమన్నారు. రోటరీ సేవలను పేదలకు చేరువ చేయటంలో విజయభూషణ్‌కుమార్ సఫలమయ్యారని, ఆయన మనవరాలు సిరిలాస్య కూడా సామాజిక సేవలకు తనవంతు సహాయం చేయటం గొప్ప విషయమన్నారు. మరో రోటరీయన్ గూడపాటి తులసీమోహన్ మాట్లాడుతూ, రోటరీ సభ్యుడిగా ఉండి పనిచేయటం వల్ల జీవితంలో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. అనంతరం ఎన్నారై సిరిలాస్య పాకెట్ మనీ రూ.30వేలు రోటరీ సేవలకు అందజేశారు. రోటరీయన్‌లు పొట్లూరి బసవరావు, చిగురుపాటి కుమారస్వామి కాసన్నేని బాబూరావు, కె.జగదీశ్వరరావు, దేవరపల్లి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు, జూన్ 26 : పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యసేవలం దిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. పాత స్టేట్‌బ్యాంక్ రోడ్డులో ఆంజనేయస్వామి ఆలయం సమీపాన డాక్టర్ కార్తికేయ (హండి డాక్టర్) ఆధ్వర్యంలో కార్తికేయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను బుధవారం రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండేలా చూసి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలన్నారు. పేదవారికి సైతం మెరుగైన వైద్యం అందాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన చర్యలు తీసుకుంటార న్నారు. ఆరోగ్య పరంగా ఎటువంటి ఇబ్బంది కలిగినా ప్రథమ చికిత్స అవసరమని అటువంటి ప్రథమచికిత్స కేంద్రం కార్తికేయ ఆధ్వర్యంలో ప్రారంభించడం హర్షణీయ మన్నారు. మైనారిటీ సెల్ కార్యదర్శి అజ్మతుల్లా, జనసేన నాయకుడు సనకా కిరణ్, శివాజీ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గన్నవరం, జూన్ 26 : మండలంలోని కొండపావులూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వించిపేటకు చెందిన మేరుగ వెంకటేశ్వరరావు తన కుమారుడైన రాజుతో కలసి చినఅవుటపల్లి వద్ద పెయింటింగ్ పనులకు వచ్చారు. తిరిగి మంగళవారం రాత్రి గుండుగొలను-కాజా బైపాస్ మీదుగా వెళుతుండగా కొండపావులూరు దగ్గరకు రాగానే గేదె అడ్డొచ్చింది. దీంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు పల్టీ కొట్టారు. దీనిలో మేరుగ వెంకటేశ్వరరావు(51) అక్కడికక్కడే మృతి చెందగా రాజుకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

హనుమాన్‌జంక్షన్,జూన్ 26 : హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు క్లబ్ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు కార్యదర్శిగా పనిచేసిన కళ్లేపల్లి నారాయణరావును అధ్యక్షుడుగా, తమిరి రమేష్ కార్యదర్శిగా తూములూరి సాంబశివరావును కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నెల 28న లయన్స్ మల్టీసర్వీస్ సెంటర్‌లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మత్తుకు యువత దూరంగా ఉండాలి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, అనుమోలు

పెనమలూరు, జూన్ 26 : మత్తుపదార్థాల బారి నుంచి సమాజంలోని బాలలను, యువతను రక్షించుకోవాల్సిన బాధ్యతలను అందరూ తీసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా పోరంకి టీడీపీ కార్యాలయంలో నవజీవన్ బాలభవన్ సంస్థ నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, వారి భవిష్యత్తు పునాది నుంచే మంచి మార్గాన నడవాలని, మంచి ప్రయోజకులుగా మారి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, సంగెపు రంగారావు, మల్లేశ్వరరావు, సత్యనారాయణ, నవజీవన్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరంకి జడ్పీ హైస్కూల్‌లో..

పోరంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు పాల్గొని మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత, బాలలు చెడుత్రోవపడుతున్నారని, ఇది సమాజానికి తీరనిలోటని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉషారాణి, హెచ్‌ఎం సుమలత, నవజీవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గన్నవరం మెట్రోపాలిటన్ న్యాయాధికారి శ్రీనివాసబాబు

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో..

గన్నవరం : మాదకద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులు కీలకపాత్ర వహించాలని గన్నవరం మెట్రోపాలిటన్ న్యాయాధికారి శ్రీనివాసబాబు అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సరఫరా నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను మాదకద్రవ్యాలను విక్రయించేందుకు కొంత మంది వినియోగించుకుంటున్నారని అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అనవసరమైన వివాదాల్లోకి చిక్కుకుని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించిన వారు ఉన్నత స్థానాల్లో నిలుస్తారని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మూర్తి అధ్యక్షత వహించగా ఎంఈవో కె.రవికుమార్, ఇన్‌చార్జి హెచ్‌ఎం మౌనిక కృష్ణకుమారి, బార్ అసోసియేషన్ కార్యదర్శి రాజేష్, ఎస్సై శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలి

ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో టి.అనిల్‌కుమార్

ఉంగుటూరు, జూన్ 26 : నిరంతర అధ్యయనంతోపాటు విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలపై మంచి పట్టు సాధించాలని, నూతన ఆవిష్కరణలకు రూపకల్పనచేస్తూ గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో టి.అనిల్‌కుమార్ ఆకాంక్షించారు. ది ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనిల్‌కుమార్ ఇన్నోవేషన్ సొసైటీలో అవకాశాలు, ఆవిష్కరణలకు సంబంధించి స్టార్టప్స్, ఎంటర్‌ప్రెన్యూర్స్, ఇన్నోవేటర్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి అవసరమైన లక్షణాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రాముఖ్యత గురించి రాజమండ్రికి చెందిన బిజినెస్ కన్సల్టెన్సీ అండ్ ట్రైనింగ్ ఎండీ కృష్ణసౌజన్య వివరించారు. పారిశ్రామికరంగంలో మెరుగ్గా రాణించాలనుకునే విద్యార్థులు ముందుగా చుట్టుపక్కల వున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పరిశీలించి, పారిశ్రామికవేత్తల అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు. విజయవాడ కుశలవ ఇంటర్‌నేషనల్ కంపెనీ డైరెక్టర్ ఏఆర్‌కే చౌదరి పరిశ్రమల స్థాపనకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ తదితరులు శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులను అభినందించారు.



పారిశ్రామికరంగంపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్‌పర్సన్ కృష్ణసౌజన్య

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గద్దె



భారతీనగర్, జూన్ 26: తూర్పు నియోజక వర్గంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మూడవ డివిజన్ నాగార్జుననగర్ కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యేగా అఖండ విజయం అందించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రభుత్వపరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో తూర్పు నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకొని, సుందర నగరంగా విజయవాడను తీర్చిదిద్దుకుందామని అన్నారు. కాలనీలో డ్రెయినేజీలు, రోడ్లనిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి రాజేంద్రప్రసాద్(పండు), గద్దె రమేష్, దాడి సుబ్బారావు, వీరమాచినేని పూర్ణచంద్రరావు, గొల్లపల్లి నారాయణరావు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో వీపీ సిద్ధార్థ విద్యార్థులకు పతకాలు

విజయవాడ కల్చరల్, జూన్ 26 : ఇటీవల ఫిబ్రవరిలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ సెకండ్ లెవెల ఒలంపియాడ్ (ఎస్‌ఓఎఫ్) పరీక్షల్లో తమదైన ప్రతిభను కనబరిచిన వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు 9వ తరగతికి చెందిన జి.శ్రీనిధి-అంతర్జాతీయ ఆంగ్ల విభాగంలో (ఎస్‌ఓఎఫ్) బంగారు పతకం, రూ.5 వేల బహుమతి, ధ్రువపత్రం అందుకొంది. వై.ఇషిత జాతీయ సైన్సు విభాగంలో (ఎస్‌ఓఎఫ్) జోనల్ బహుమతి రూ.500 బహుమతి, ధృవపత్రం పొందింది. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ కుప్ప రోజ్ మేరీలు అభినందించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	236
చికెన్ స్కిన్‌లెస్	246

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.15

ఇంటర్‌లో విజయ కళాశాలకు అత్యున్నత ఫలితాలు

చల్లపల్లి, జూన్ 26: ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యున్నతమైన ఫలితాలను సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో పడవల శ్రీసత్యప్రియ 466 మార్కులతో పట్టణ స్థాయిలో మొదటిస్థానంలో నిలిచింది. బి.జ్యోత్స్న, నారంశెట్టి రక్షిత, డొక్కు లక్ష్మీప్రియాంక, తుపాకుల లోకన్యశ్రీ, మునగాల తేజస్విని, దండాబత్తిన వరలక్ష్మిలు 465 మార్కులు సాధించారు. సీఈసీ (ఈఎం) ఫలితాల్లో వంగర పావని 481 మార్కులతో పట్టణంలో ప్రథమస్థానం నిలిచింది. విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్స్ షేక్ అబ్దుల్ రహీం, వి.రమేష్‌బాబు, అధ్యాపకులు అభినందించారు.

చిట్టిపాలెం హైస్కూల్‌లో యూనిఫాం పంపిణీ

మచిలీపట్నం టౌన్: చిట్టిపాలెం హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు యూనిఫారం, స్కూల్‌బ్యాగ్‌లు పంపిణీ చేశారు. నేతలు అమ్మిరెడ్డి శివయ్య, చంటి, చండిక హరికుమార్, పాండురంగారావు, దిడ్డి రాజు, రాజా రమేష్, చండిక రాము, ఉపేంద్ర, సూరిబాబు పాల్గొన్నారు.




అవనిగడ్డలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సత్యనారాయణ, మచిలీపట్నంల విద్యార్థుల ర్యాలీ

మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



పెడనలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్

అవనిగడ్డ, జూన్ 26: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఉమారాణి అధ్యక్షతన మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. స్పెషల్ ఎక్సైజ్ బ్యూరో సీఐ వి.వి.సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు. మాదక ద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలను, ఎదుర్కొనే శిక్షలను, అనారోగ్య సమస్యలను విద్యార్థులకు సీఐ వివరించారు. సేవా పథకం ప్రొగ్రామ్ ఆఫీసర్ వీర కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

ప్రభుత్వ ఆదేశాలతో అవనిగడ్డ శాఖా గ్రంథాలయంలో యువత, పాఠకులచే మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయాధికారి ప్రభుదాస్, శ్రీదేవి, పాఠకులు పాల్గొన్నారు.

జీవితం అస్తవ్యస్తం: సీఐ ఏసుబాబు

గుడివాడ: యువత తాత్కాలిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, క్షణికావేశంలో నేరాలకు పాల్పడుతున్నారని గుడివాడ తాలుకా సీఐ కె.ఏసుబాబు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ శాఖ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి నెహ్రూచౌక్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఏసుబాబు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు. ఎస్ఈబీ సీఐలు కె.రామ్మోహనరావు, కరుణప్రియ, వన్‌టౌన్, టూటౌన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్సీసీ విద్యార్థుల ర్యాలీ

మచిలీపట్నం టౌన్: గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని హిందూ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.కుటుంబరావు ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రామానాయుడుపేట, రేవతీసెంటర్ వరకు కొనసాగింది.

దురలవాట్లకు దూరంగా ఉండాలి

పెడన: విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ బి.వెంకట్రామయ్య సూచించారు. పట్టణంలోని టీజీకే జడ్పీ హైస్కూల్‌లో బుధవారం మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన వెంకట్రామయ్య మాట్లాడుతూ మత్తుకు బానిసలైతే జీవితాలు నాశనమవుతాయన్నారు. అనంతరం విద్యార్థులతో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు.